


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 17.08.2025 | సంపుటి : 2 | సంచిక :195 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Sunday | 17.08.2025 | volume : 2 | Issue : 195 | Pages : 8 | Cost : 2/- |




విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధులు నిర్వహించే జిల్లా సబ్ ట్రెజరీ కార్యాలయంలో తప్పుడు ధృవీకరణ పత్రంతో ఏళ్లుగా ఉద్యోగం వెలగబెడుతున్న వ్యవహారంపై రాజముద్ర తెలుగు దినపత్రిక ఇటీవల సంచలన కథనాన్ని అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా డిటిఓ ఏ టి ఓ లతోపాటు రాష్ట్ర స్థాయి అధికారులు ఆరా తీసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. సదరు జూనియర్ అసిస్టెంట్ సంవత్సరాల కొద్దీ ఆరోపణలు విమర్శలు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు చేసిన సదరు అధికారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.



## "రాజముద్ర" సంచలన కథనంతో

# ఉలిక్కిపడ్డ

# ఉమ్మడి వరంగల్ జిల్లా..?

### ఆ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆ దామోదర లీలలేంటి..?

- హనుమకొండలో విచారణ చేశారు.. ఆర్టివి వేశారు..?
- నాటి అధికారులు ఏం తేల్చారో డిటీఓ ఏ టి ఓ ఎస్ టి ఓ లకేరుక..?
- ఏళ్లుగా తప్పుడు ధృవీకరణ పత్రంతో ప్రభుత్వ ఉద్యోగం.. లక్షలాది రూపాయల దుర్వినియోగం...?
- సదరు జూనియర్ అసిస్టెంట్ కు మెమో జారీ..?
- వార్త కథనంపై ఆరా తీసిన జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు...?
- ఓ జిల్లా నుండి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు..?

**రాజముద్ర, స్టేట్ బ్యూరో ప్రతినిధి:**

సదరు జూనియర్ అసిస్టెంట్ సంవత్సరాల కొద్దీ ఆరోపణలు విమర్శలు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు చేసిన సదరు అధికారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. పాఠశాలలో చేరిన మొదలు ఉద్యోగం వరకు టీసీలు స్టడీ సర్టిఫికెట్లు ఇతర ధ్రువీకరణ పత్రాలు ఉద్యోగం పొందే క్రమంలో అందజేస్తారు. ప్రధానంగా ఒకటి నుండి ప్రాథమిక విద్య 5 వరకు ఐదు నుండి 10 వరకు ఆయా విద్యార్థుల పూర్తి వివరాలతో విద్యాభ్యాసం అది ప్రైవేట్ అయినా ప్రభుత్వ పాఠశాల అయినా నమోదయి ఉంటాయి. ప్రస్తుతం ఆన్లైన్ విధానంలో అడ్మిషన్లు పొందినప్పటికీ మాన్యువల్ గా రికార్డులు ఉంటాయని కొందరు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అంగీకరిస్తున్న వేళ. ప్రభుత్వ శాఖలో ఓ సామాజిక వర్గం కు బదులు మరో సామాజిక వర్గం గా నాటి రెవెన్యూ అధికారుల కరుణా కటాక్షంతో కాసులకు కక్కుర్తి పడి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కులధృవీకరణ అందజేసినట్లు తెలుస్తోంది. అనంతరం ఉద్యోగ వేటలో ఆ సర్టిఫికెట్లు పొందుపరిచి రిజర్వేషన్లు పొంది ఉద్యోగం అడ్డదారుల్లో




సంపాదించినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఈ మేరకు జనగామ జిల్లా డిటిఓ ఏటీవో ఎస్టీవో విచారణ చేసి సదరు జూనియర్ అసిస్టెంట్ దామోదర్ కు మెమో జారీ చేసినట్లు తెలుస్తోంది. కాగా, సదరు జూనియర్ అసిస్టెంట్ హనుమకొండ లో విధులు నిర్వహిస్తున్న నేపధ్యంలో కొందరు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు ఆ మేరకు సర్దుబాట్లు చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. కాగా మరో సామాజిక కార్యకర్త కూడా సదరు జూనియర్ అసిస్టెంట్ వ్యవహారంపై సమాచారం కోరగా కొందరు రంగ ప్రవేశం చేసి సెటిల్మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అది ప్రభుత్వ శాఖ కీలకమైన శాఖలో అడ్డదారుల్లో అక్రమంగా సంవత్సరాలకు కొద్ది




ప్రభుత్వ వేతనం తీసుకుంటూ దర్జాగా విధులు నిర్వహించడం పట్ల జిల్లా స్థాయి అధికారుల నిర్లక్ష్యంతో పాటు ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుందని పలువురు నిరుద్యోగులు ప్రజాసంఘాల బాధ్యులు అసహనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ సామాన్యుడు ధ్రువీకరణ సరిగా లేకపోతే జిరాక్స్ సరిగా కనిపించకపోతే కొర్రీలు పెట్టే రెవిన్యూ అధికారులు నాడు కాసులకు కక్కుర్తి పడి దర్జాగా నకిలీ కుల ధ్రువీకరణ ఇచ్చినట్లు ఆ ధ్రువీకరణ పత్రంతో సదరు జూనియర్ అసిస్టెంట్ జిల్లా రాష్ట్రస్థాయిలో పైరవీలు చేసి నాడు అడ్డగోలుగా ఉద్యోగాన్ని పొందినట్లు తెలుస్తోంది. సాక్షాత్తు ప్రభుత్వ ఖజానా శాఖకు జూనియర్ అసిస్టెంట్ గా అధికారికంగా చలామణి అవుతూ ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టిన వ్యవహారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సంచలనంగా చర్చనీయాంశంగా మారింది. కాగా ఓ సామాజిక కార్యకర్త సదరు జూనియర్ అసిస్టెంట్ వివరాలు కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జూనియర్ అసిస్టెంట్ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటారా ఏళ్లుగా ప్రభుత్వ ఖజానాను గుల్ల చేసిన జూనియర్ అసిస్టెంట్ నుండి రికవరీ చేయాలని పలువురు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నిరుద్యోగులు ప్రజా సంఘాల బాధ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు. కాగా జనగామ సబ్ ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ వ్యవహారం పై వివరాలు సేకరించేందుకు రాజముద్ర స్టేట్ బ్యూరో ప్రతినిధి డి టి ఓ ఎస్ టి వో లను సంప్రదించగా స్పందించకపోవడం విశేషం.

అధికారుల వివరణతో మరికొన్ని అంశాలతో... 3 ఎపిసోడ్లో..!




## ఉద్యమకారులనుకునే వారికి


# వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

02

**హైదరాబాద్, ఆగస్టు 16 :**

తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉ ండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# ఉద్యమకారులనుకునే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పుకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 16 :** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### మంత్రులు పొన్నం, తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 16 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.





## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

### రేపు ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

## యూరియా బాధలు పట్టని సర్కార్

### ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేసిన హరీష్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 16 :** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు- పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు విమర్శించారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపే ప్రసక్తే లేదు

- 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తాం
- కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ :** ఆపరేషన్ కగార్‌ను ఆపే ప్రసక్తే లేదని.. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నక్సల్ నరమేధం.. మేధోమథనం' సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "మావోయిస్టుల సమస్యను సామాజిక సమస్యగా చూడాలని మానవ, పౌరహక్కుల సంఘం నేతలు మాట్లాడటం చూస్తే ఆశ్చర్యమేస్తోంది. మావోయిస్టులు దాదాపు 50 వేల మంది పౌరులు, 9 వేల మంది పోలీసులను పొట్టనపెట్టుకున్నారు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య సీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి ఎస్సై, కానిస్టేబుల్‌ను చంపేస్తే సామాజిక కోణం గుర్తుకు రాలేదా? పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అనేకసార్లు మాట్లాడారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే మావోయిస్టులున్న ప్రాంతాల్లోనే అత్యధికంగా పేదరికం ఉంది. భాజపా అధికారంలోకి రాకముందు 220 జిల్లాల్లో ఉన్న మావోయిస్టులు.. నేడు 12 జిల్లాలకే పరిమితమయ్యారు. ప్రస్తుతం ఒకట్రెండు రాష్ట్రాల్లోనే ఉన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ బాపురావు, పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహాద్రిచారి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం



**హైదరాబాద్,ఆగస్టు 16 :** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశు నష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కిశ్త్‌వాడ్‌లో సహాయక చర్యల్లో జాప్యంపై స్థానికుల ఆగ్రహం

### సీఎం ఒమర్ ముందే నిరాశ వెలిబుచ్చిన వైనం



**కిశ్త్‌వాడ్:** ఆకస్మిక వరదలతో అల్లకల్లోలంగా మారిన జమ్మూ కశ్మీర్‌లోని చశోతీ గ్రామంలో సహాయక చర్యల్లో జాప్యం జరుగుతుండడంపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది. శనివారం గ్రామంలో పర్యటించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ముందే వందల మంది తమ నిరాశను వెలిబుచ్చారు. "రాజకీయ నాయకులు వచ్చిన ప్రతిసారీ సహాయక చర్యలు ఆగిపోతున్నాయి. వారు ఫొటోలు దిగి కనీసం బాధితుల గోడును వినకుండానే వెళ్లిపోతున్నారు. 20 బుల్డోజర్లు ఉంటే కేవలం రెండింటినే ఉపయోగిస్తున్నారు" అని డజను మంది కుటుంబసభ్యుల జాడ తెలియక ఆందోళన చెందుతున్న ఓ వ్యక్తి జాతీయ మీడియాతో అన్నారు. అప్పుడే అక్కడకు చేరుకున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆయన్ను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. సహాయక చర్యలు త్వరగా పూర్తి కావాలని తానూ కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రజాగ్రహం సరైనదే అని అన్నారు. వారి బాధను తాను అర్థం చేసుకుంటున్నానని తెలిపారు. అనంతరం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబం ఒక్కోదానికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్ప గాయాలతో బయటపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. పూర్తిగా ధ్వంసమైన ఇళ్లకు రూ.లక్ష, తీవ్రంగా దెబ్బతిన్న నివాసాలకు రూ. 50వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. శనివారం సాయంత్రం నుంచి చశోతీలో సహాయక చర్యలు పుంజుకున్నాయి. భారీ బండరాళ్లను పేలుడు పదార్థాలను ఉపయోగించి పేల్చేశారు. వరదల్లో దెబ్బతిన్న నివాసాలను తిరిగి నిర్మిస్తామని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బాధితులకు హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సహా 60 మంది మృతిచెందగా.. 82 మంది గల్లంతయ్యారు. 167 మందిని రక్షించారు. మరోవైపు వరదల్లో కనిపించకుండా పోయినవారు సురక్షితంగా ఉండాలని కోరుతూ వందల మంది మచైల్ మాతా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రేవంత్ తీరుతో నిర్మాణ రంగం కుదేలు

- కెసిఆర్ వైభవం కల్పిస్తే.. రేవంత్ దెబ్బతీసారు
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్టు 16 :** తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీఆర్ అని తెలిపారు. నిర్మాణరంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటు-ందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు-, బెల్ట్, టీ- షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్డం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంత సేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్ని బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీ-ఆర్‌ల చొరవతో హైదరాబాద్ పెట్టు-బడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యిందని అసహనం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. హెచ్ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే

**నాగార్జునసాగర్, ఆగస్టు 16 :** అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని జంగాలవారి గూడెంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు గూడు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా చేయూత అదిస్తుందన్నారు. ఇల్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లబ్ రెడ్డి, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, రూపని కృష్ణయ్య, షేక్ జానీ పాషా, శిరీషాల యాదగిరి, డీలర్ సైదాచారి పాల్గొన్నారు

# లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

- నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
- నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్ట్ 16 :** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితో పాటు ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు. బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం


### సహాయక బృందాలతో సిద్ధంగా ఉండాలన్న సిఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, ఆగస్ట్ 16 :** హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యం లో ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరిం చాలని చెప్పారు. భారీవర్షాల సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు. జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.

## కంగనా రనౌత్ ద్విపాత్రాభినయం

- అటురాజకీయం.. ఇటు సినిమా రంగం
- ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 :** నటి, ఎంపి కంగనా రనౌత్ ఏ విషయంలో అయినా ముక్కుసూటిగా ఉంటారు. ఎంపిగా ఆమె హిమాచల్ మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకు తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు. ఈ రెండు రంగాలు పూర్తిగా భిన్నమైనవి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌కు కారవాన్‌లు ఉంటాయి. అవుట్‌డోర్ చిత్రీకరణల సమయంలో ప్రత్యేకమైన సదుపాయాలు కూడా చిత్రబృందం ఏర్పాటు చేస్తుంది. దాంతో పీరియడ్స్ సమయంలో మరింత శ్రద్ధ తీసుకునే వీలుంటుంది. వాష్‌రూమ్‌లకు వెళ్లే సదుపాయం ఉంటుంది. విశ్రాంతి కూడా తీసుకోవచ్చు. అవసరం అనుకుంటే టీమ్‌తో చెప్పి మినరల్ వాటర్‌ను కూడా వేడి చేసి ఉపయోగించుకోవచ్చు. కానీ, ఇప్పుడు నేను ఉంటోన్న రంగం పూర్తిగా వేరు. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజుకు 12 గంటలు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా ఉండదు. నాకే కాదు.. ఇతర ఎంపీలకు కూడా ఇదే సమస్య ఉంది. అందరూ అనుకునేంత చిన్న ఇబ్బంది కాదిది. పెద్ద విపత్తుతో పోల్చొచ్చు. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం అని తెలిపారు. తన నటనతో నాలుగు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ నటి.. 2024లో భాజపా తరపున హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీలో ఎంపీగా పోటీ- చేసి విజయం సాధించారు. అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న -టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్-ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది. ఇకపోతే నెలసరి బాధలపై ఇటీవల నటి జాన్వీ కపూర్ కూడా స్పందించిది. అబ్బాయిలకు ఈసమస్య ఉంటే తెలిసేదని వ్యాఖ్యానించింది.



## శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు

### జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్

**నిజామాబాద్, ఆగస్ట్ 16 :** ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు

### భారీగా బయటపడ్డ గంజాయి

**హైదరాబాద్, ఆగస్ట్ 16 :** రంగారెడ్డి జిల్లా విజవాడ హైకేలో ఉన్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదానికి గురైన కారులో 16 కేజీల గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మహబూబాబాద్‌కు చెందిన భూక్యా నాయక్ ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా ప్రమాదం జరిగినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు భూక్యా నాయక్‌తో పాటు- సెల్‌ఫోన్, 16 కేజీల గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నట్టు- పోలీసులు తెలిపారు.

## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం

### తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఆగస్ట్ 16 :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

## పోలవరంను కూలవరం అనగలరా?

### కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా?

### కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్ట్ 16 :** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్‌ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్‌ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్‌ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## హాస్టల్ నిర్వాహకుడిపై మహిళల దాడి

**హైదరాబాద్,ఆగస్ట్16:** మాదాపూర్‌లో ఉమెన్స్ హాస్టల్ నిర్వాహకుడిపై మహిళలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. మాదాపూర్ ఇమేజ్ గార్డెన్ రోడ్డులో అర్ణవ్ ప్లాజాలో ఉన్న ఎన్‌పీపీ ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ హాస్టల్‌లో 16 ఏళ్ల బాలిక ఉంటోంది. బాలికపై హాస్టల్ నిర్వాహకుడు సత్య ప్రకాష్ లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ కొందరు మహిళలు ఆందోళనకు దిగారు. పూలకుండీలను ధ్వంసం చేసిన మహిళలు, సత్యప్రకాష్‌పై దాడికి దిగారు. హాస్టల్‌లో గొడవ జరుగుతోందని డయల్ 100కు సమాచారం రావడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితి అదుపు చేశారు. దాడికి పాల్పడిన మహిళలతో పాటు-, సత్య ప్రకాష్‌ను మాదాపూర్ పీఎస్‌కు తరలించారు.

## యాదగిరి క్షేత్రంలో భక్తజన సందడి



**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం భక్తజన సందోహం నెలకొంది. సెలవు రోజు కావడం తో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు లక్ష్మీనారసిం హుడి దర్శనం కోసం తరలివచ్చారు. వేకువజాము నుంచే ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ప్రధాన ఆలయంలో దేవుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అయితే, ఉచిత దర్శనానికి ఎక్కువ సమయం పడుతోందని భక్తులు వాపోయారు. త్వరితగతిన దర్శనాలు కొనసాగించేందుకు ఆలయ అధికారులు శీఘ్రదర్శనం అమలు చేశారు. ప్రసాదాల కొనుగోలు కోసం భక్తులు బారులు తీరారు. శ్రావణ శనివారం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయంలో నిర్వహించిన సుదర్శన నారసింహ హెూమం, కల్యాణో త్సవం, సువర్ణ పుష్పార్చన పర్వాల్లో భక్తులు అధికంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. గుట్ట కింద ఉన్న వ్రత మండపంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించి ఆశీస్సులు పొందారు.

## భారీవర్షాలతో ముంబయి విలవిల



**ముంబయి:** భారీ వర్షాలు ముంబయి నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. శనివారం కొన్ని ప్రాంతాల్లో 200 మి.మీ.ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. స్థానిక రైళ్లకు తీవ్ర అంతరాయం కలిగింది. రెండు రోజుల పాటు నగరంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప పౌరులు ఇళ్ల నుంచి బయటకు రావద్దని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) విజ్ఞప్తిచేసింది. తూర్పు శివారులోని విక్రోలీ పార్క్‌సైట్ ప్రాంతంలో అత్యధికంగా 248.5 మి.మీ.ల వర్షపాతం నమోదు కాగా సాంతాక్రూజ్-232.5 మి.మీ., సాయన్-221 మి.మీ., జుహూ-208 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. తూర్పు శివారులోని విక్రోలీ పార్క్‌సైట్ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండచరియ లు విరిగిపడి ఇద్దరు మృతి చెందగా, అనేక మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. మృతులను శాలు మిశ్రా(19), సురేష్ మిశ్రా(50)లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు!



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి–4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు.

ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు– ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు.

ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

- పేద మహిళలకు డబ్బుల ఆశ చూపి పిల్లల సేకరణ
- డాక్టర్ నమ్రత నేర అంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి



**హైదరాబాద్, ఆగస్ట్ 16 :** దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన సికింద్రాబాద్‌లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. నేర అంగీకార పత్రంలో ఉన్న వివరాల ప్రకారం, నమ్రత విజయవాడ, సికింద్రాబాద్, విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లను నిర్వహించారు. సరోగసి పేరుతో ఒక్కో జంట నుంచి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఆమె ఏజెంట్లను నియమించి, పిల్లలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

### గర్భిణీలకు డబ్బులు ఆశ చూపి ఒప్పందాలు

ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు డబ్బుల ఆశ చూపి శిశువుల విక్రయానికి ఒప్పందాలు చేసుకున్నారని పోలీసులు వెల్లడించారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లలను కొనుగోలు చేసి, సరోగసి ద్వారా పుట్టినవారిగా కస్టమర్లకు నమ్మించారు. నమ్రత మాట్లాడుతూ, "1998లో విజయవాడలో మొదటి ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. 2007లో సికింద్రాబాద్‌లో రెండవ బ్రాంచ్‌ను, అనంతరం విశాఖలో మరో కేంద్రాన్ని ప్రారంభించాను. నా రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉండి సహాయం చేసేవాడు. సరోగసి పేరుతో రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేశాం. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేశాం. అబార్షన్ కోసం వచ్చే గర్భిణీలను గుర్తించి డబ్బుల ఆశ చూపించాం. ప్రసవం తర్వాత వారి పిల్లలను కొనుగోలు చేశాం. తల్లిదండ్రులు లేని దంపతులకు సరోగసి పిల్లలుగా నమ్మించాం"లిలి అని చెప్పారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్లో మొదట నమ్రతపై కేసు నమోదైంది. ఆపై విశాఖ టూ టౌన్, గోపాలపురం స్టేషన్లలో ఐదు కేసులు, గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేట కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు.

ఈ వ్యవహారంలో సంజయ్, సంతోషి కీలకంగా వ్యవహరించారని పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్‌కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ, రిసెప్షనిస్ట్‌గా పద్మ, టెలికాలర్‌లుగా అర్చన, మేరీ, సోనా, నర్సుగా సురేఖ, ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ పనిచేశారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్‌బాబు, డాక్టర్ కరుణ కీలక పాత్ర పోషించారు. గాంధీ హాస్పిటల్‌కు చెందిన అనస్తీషియా డాక్టర్ సదానందం కూడా సహకరించినట్టు పేర్కొన్నారు. డబ్బు లావాదేవీలను వివిధ బ్యాంకుల ద్వారా నిర్వహించారని, సరోగసి సంబంధిత కేసు పత్రాలను ఎవరికీ తెలిసిపోకుండా కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్స్‌లో భద్రపరిచేవారని తెలిపారు. గోపాలపురంలో రాజస్థాన్ దంపతుల ఫిర్యాదు తర్వాత ఈ వ్యవహారం బహిర్గతమైంది. సరోగసి ద్వారా బిడ్డ ఇస్తానని హామీ ఇచ్చినప్పటికీ చివర్లో మోసం జరగడంతో నిజం వెలుగులోకి వచ్చింది.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

- పొంగిపొర్లుతున్నవాగులు, వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో కుండపోత వర్షాలు
- సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో వనదుర్గామాత ఆలయం తాత్కాలికంగా మూసివేత



**హైదరాబాద్, ఆగస్ట్ 16:** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఉద్యోగులలో చాలామంది వర్క్ ఫ్రం హెూం చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారుల సూచన. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మరో మూడు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.

### ఆదిలాబాద్ జిల్లాలో పరిస్థితి తీవ్రం

ఆదిలాబాద్ జిల్లాలో శనివారం తెల్లవారుజాము నుండి కుండపోత వర్షం పడుతోంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సిరికొండ మండలంలోని చికమాగన్ వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు మరియు పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరడంతో అవి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్ గ్రామాల్లోని బాబేరారి ప్రధాన రహదారులపై ఉన్న లోలెవెల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్నందున వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా ఉమ్మడి మండలంలోని ప్రజలు తమ ఇళ్లకే పరిమితమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖలతో లేదా డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ సూచించారు.ల ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు కూలిపోవడంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

### వనదుర్గామాత ఆలయం మూసివేత

మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరడంతో అధికారులు గేట్లను ఎత్తారు. ఈ వరదనీటి ఉధృతి కారణంగా, ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని తాత్కాలికం గా మూసివేశారు. పూజారులు, అధికారులు ఆలయాన్ని మూసివేసినట్టు తెలిపారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో ఆలయం పరిసర ప్రాంతాల్లో నీటి మట్టం పెరిగింది. వరద తగ్గిన తర్వాత ఆలయాన్ని తిరిగి తెరవనున్నామని అధికారులు తెలిపారు. అప్పటివరకు రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది భారీ వరద లు వచ్చిన సమయంలో ఆలయాన్ని ఈ విధంగా తాత్కాలికంగా మూసివేస్తారు. రాష్ట్రం మొత్తం మోస్తరు నుంచి అత్యంత భారీ వర్షాలకు సిద్ధంగా ఉండాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను పాటించాలని సూచిస్తున్నారు. ఆపదలో ఉంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

### భారీగా తరలి వచ్చిన భక్తులు

**నంద్యాల, ఆగస్ట్ 16:** శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పోటెత్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు

## కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా పెట్టారు

### ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని భారత రాష్ట్ర సమితి నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. " పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలి"అని డిమాండ్ చేశారు.

## ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**చందానగర్:** హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. "బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాల కూలీలను నియమించుకునేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా? అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుంది" అని వినీత్ తెలిపారు.



## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

### కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక

**భద్రాచలం, ఆగస్ట్ 16 :** గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3 అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు– అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు– చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు– ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు– గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.



## ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి : కోమటిరెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.



## టేకులసోమారం గ్రామ ప్రగతి నివేదిక పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, రాజముద్ర న్యూస్:** వలిగొండ మండలంలోని టేకులసోమారం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పుస్తకాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శనివారం రోజున హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టేకులసోమారం గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే సహకరించకున్నా తన సొంత నిధులతో అన్ని రకాలుగా రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసిన చేగూరి మల్లేశంని అభినందించారు. అలాగే గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మనది ప్రజా ప్రభుత్వం అని అన్నివర్గాల వారికి ప్రతి పథకం అందేలా కిందిస్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగో ఫేస్‌లో కృష్ణాష్టమి సంబరాలు

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్ :** కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు గోపిక వేషధారణలో చిన్నారులు అలరించారు, గీతాంజలి మోడల్ హై స్కూల్‌లో చదివే విద్యార్థులు, కృష్ణుడు వేషధారణలో దూదేకుల షఫీక్ రెహమాన్ ఎతగానో ఆకర్షణగా నిలిచాడు.. అదేవిధంగా గోపికలుగా వేషధారణలో చోటి, మెహ్రూక్ ఉన్నిసా బేగం, హరిని సాయి, భవ్య, ఎంతగానో అలరించారు. వారు వేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.





## రెడ్లరేపాకలో కృష్ణాష్టమి వేడుకలు

**వలిగొండ రాజముద్ర న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు దేశబోయిన సూర్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదవుల కులదైవమైన శ్రీకృష్ణభగవానుని జన్మదినం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు నోముల మల్లేష్, దేశబోయిన మల్లిఖార్జున్,దేశబోయిన బాలస్వామి,దేశబోయిన మల్లయ్య,నోముల రాములు,పంతంగి రాజు,చెవ్వ బిక్షపతి,సిరికొండ జహంగీర్, నల్ల నర్సింహ, దేశబోయిన పాపులు,నోముల వెంకటేష్,నోముల శ్రీశైలం, బాలమల్లు, దేశబోయిన మల్లేష్,దేశబోయిన అనిల్,నోముల మల్లేష్,దేశబోయిన భాను,నోముల నవీన్, అశోక్, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

- చెక్కులు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలు
- 6 గురు నిందితుల అరెస్ట్.. 8 చెక్కులు 9.30 లక్షలు స్వాధీనం
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసు నందు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్,మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వద్ద ప్రైవేట్ పి ఏ లు గా పని చేసిన మర్ల వీరబాబు,ఉప్పల మధులు వద్దనే ముఖ్య మంత్రి సహాయ నిధి సంబందించిన సి ఏం ఆర్ ఫ్ చెక్కులను కలిగి మర్ల వీరబాబు,ఉప్పల మధు లు పర్యవేక్షించేవారు. 2023 సం నవంబర్ నెలలో జనరల్ ఎలెక్షన్ కోడ్ వస్తున్నది చూసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేశ్,వీరబాబు,మధు,మరియు వారి వెంట తిరిగే సూరగని రాంబాబు దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న 44 సి ఏం ఆర్ ఫ్ చెక్ లను ప్రక్కన పెట్టి అట్టి చేక్కులను వారు రీవాలిడేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్నవేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నినారు, అట్టి పథకం లో బాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలి లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అక్కౌంట్స్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను లబ్ది దారులకు చెందకుండా నకిలీ అక్కౌంట్స్ ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులు అందరు కలిసి పంచుకున్నారు. చెడపంగు నరేష్ తన స్నేహితుడు అయిన రంగిశెట్టి వెంకట రావు అక్కౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడు,గుంటుక సందీప్ నుండి డ్రా చెయ్యని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన సెల్ ఫోన్లు 5,నకిలీ అక్కౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన 9,30,000 నగదు స్వాదీన%శీ% చేసుకోవడం జరిగినది, మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు.13,63,000 రూపాయల విలువ ఉండును,అరెస్ట్ చేసిన ముద్దయులను రిమాండ్ తరలించారు.మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో లబ్దిదారులు ధరకాస్తు చేసుకున,క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి మాజీ ఎమ్మెల్యే తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడినట్టు తెలిపారు ఇట్టి సి ఎం ఆర్ ఫ్ చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన డీస్పీ శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కే.శివ శంకర్,ఎస్ ఐ హనుమ నాయక్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,సిసిఎస్ హరికృష్ణ,, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, , శ్రీనివాస్, సైదులు,ఆనంద్,మల్లేష్,సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యల్లా రెడ్డి,సతీశ్ నాయుడు,రాంబాబు లను సూర్యాపేట జిల్లా ఎస్ పి నరసింహ ఐపిఎస్ ఈ సందర్భంగా అభినందించారు,ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్ పి రివార్డ్స్ అందించారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

- ప్రతి పేదవానికి సన్నబియ్యం
- ఆరోగ్యశ్రీ వైద్యానికి ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచడం
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ ( సీతక్క)





**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు గావించారు. 15 లక్షలతో అంగన్వాడి భవనం, 20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, 20 లక్షలతో పశు వైద్య ఉపకేంద్ర భవనం, 20 లక్షలతో డ్వాక్రా భవనం, 30లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 20 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలను అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పంచాయత్ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు. మహిళలందరిని సంఘాల్లో చేర్పించాలని, సంఘాల్లో ఉన్నవారికి రుణాలు పొందే అవకాశం ఉంటుందని, ఇప్పటికే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 800 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు రుణాలు పొంది మరణించినట్లయితే 2 లక్షల లోన్ బీమా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఆమె అన్నారు. 15 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా సంఘాల్లో చోటు కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు.ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చించల్ పేట్ గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ ఉమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించి సన్న బియ్యం అందిస్తాం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం రోజున దేవిశ్రీ ఫంక్షన్ హాల్‌లో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పాశం స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదలకు అందజేయాలని సంకల్పంతో ప్రతి అర్హునికి కార్డు మంజూరు చేసి, సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యం, అని చెప్పారు. గతంలో రేషన్ ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతిలో పోయేదని, ఇప్పుడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారులకే ఉపయోగపడేలా ప్రభుత్వం వ్యవస్థను మెరుగుపరిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నెరవేరుస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,డిసిఎస్ఓ రోజారాణి,ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా బీమా నాయక్,పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్,వాకిటి అనంత రెడ్డి, కంకల కిష్టయ్య,బెలిదే నాగేశ్వర్ జక్కా దామోదర్ రెడ్డి,ఉలిపే మల్లేశం,కాసుల వెంకన్న, మహమ్మద్ రవూఫ్ ఐటిపాముల రవీంద్ర, కొండూరు భాస్కర్, మైసొల్ల ప్రవీణ్, పల్సం భాస్కర్,బుగ్గ మనోజ్, పైల్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

సిపిఎం మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్



**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** జాతీయ జెండాను అవమానిం చిన మైనా బాద్ మున్సిపల్ కమిషనర్ ను తక్షణమే సస్పెండ్ చేసి, ఆయన పై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో ఆగస్టు 15 సందర్భంగా మున్సిపల్ కమిషనర్ 12 గంటలకు జాతీయ జెండాను ఎగురవేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. దీనికి కారణమైన మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ ను, జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. భారతదేశంలో పుట్టి, ఒక ప్రభుత్వ అధికారి అయ్యుండి జాతీయ జెండాను అవమాన పరుస్తూ, మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయడం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను అవమానించడమే అని అయన మండిపడ్డారు. జాతీయ జెండాను అఫ్ట్రాల్ జెండా అని ఎలా సంబోధిస్తార ని అయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని అన్నారు. సస్వాతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఉన్నతాధికారులకు, మున్సిపల్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## భీమ లింగం వద్ద పోటెత్తిన మూసీ

సంగెం-బొల్లెపల్లి గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు

**వలిగొండ, రాజముద్ర న్యూస్:** వలిగొండ మండలంలోని సంగెం గ్రామ వద్ద గల భీమలింగం వద్ద మూసీ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు మూసీ పరివాహ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వరద పోటెత్తింది. దీంతో సంగెం బొల్లేపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూసీ వరద భీమలింగ వద్ద పోటెత్తి కాజ్ వే మీదగా ప్రవహిస్తుండడంతో స్థానిక రెవిన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమై కాజ్ వే ఇరువైపులా భారీకేడ్లను ఏర్పాటు చేసి సిబ్బందిని అప్రమత్తం చేశారు.





## గణపతి ఉత్సవాలకు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

మోకిల సిఐ వీరబాబు

**శంకర్‌పల్లి, రాజముద్ర న్యూస్:** గణపతి ఉత్సవాలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మోకిల సిఐ వీరబాబు సూచించారు. శనివారం రోజు మోకిల పోలీస్ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన ప్రజలకు జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి మోకిల పోలీస్ స్టేషన్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మోకిల ఎస్ హెచ్ ఓ, ఎస్ఐలు ఈ నెలలో జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. గణేష్ శరన్నవరాత్రి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలను పాటిస్తూ, గణపతి ఉత్సవాలను ముందు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి మండపంలో సిసి కెమెరాలు పెట్టుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి గణపతి మండప సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ప్రతి గణపతి మండప సభ్యులలో ఎవరైనా ఒకరు తమ బాధ్యతగా వ్యవహరించి గణపతి ఉత్సాహలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే డిజే సౌండ్స్ వినియోగించకుండా చూసికోవాలని సూచించారు. శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా గణపతి వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు. మన ఆచారాలను, సాంప్రదాయాలను అందరు గౌరవించే విధంగా వేడుకలు ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా కశ్వీ గోపిక వేశాధారణ

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ మనమరాలు కశ్వీని గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన కొడుకు సి.సందీప్ కుమార్, కోడలు సి.నిఖిత, తన చిన్న కుమారుడు సి.విజయ్ కుమార్ చిన్నారి కశ్వీ ని శనివారం అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు. కశ్వీని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు. చిన్నారి కశ్వీని చూడముచ్చటగా కనువిందు చేశారు. చిన్నారి కశ్వీని చూసి తాతయ్య, నాయనమ్మ, కుటుంబ సభ్యులు అందరూ అపురూపంగా చూసుకొని ఆనంద పరవశులయ్యారు. చుట్టుపక్కల ఇండ్లవారు చిన్నారి కశ్వీ ని చూసి పరవశించి శుభాశీస్సులు అందజేశారు. తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన తన మనవరాలికి దిన దిన ప్రవర్ధమానమై శోభాయమానమై వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందజేశారు.





## ఉత్తమ ఏఈఓగా సాయికి ప్రశంసా పత్రం

**వలిగొండ, రాజముద్ర న్యూస్:** వలిగొండ మండలంలోని వెలువర్తి క్లస్టర్ గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి పులిపలుపుల సాయికి ఉత్తమ ఏఈఓగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కలెక్టర్ హనుమంతరావు చేతులమీదుగా ప్రశంసాపత్రం కలెక్టర్ కార్యాలయంలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఏవో, ఏఈవోలు ఆయనను అభినందించారు.



# బంగారు నగలు చోరీ కేసులో నిందితులు అరెస్ట్

## చాకచౌక్యంగా కేసును చేదించిన సూర్యాపేట జిల్లా పోలీసులు

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ సాయి సంతోషి జువెలర్స్ బంగారం చోరీలో మరో ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. బంగారం దుకాణంలో చోరికి పాల్పడ్డ ఐదుగురిలో పశ్చిమ బెంగాల్ కి చెందిన మాలిక్ మొల్ల తో పాటు, దొంగలకు ఖమ్మంలో ఆశ్రయం ఇచ్చిన నేపాల్ కి చెందిన భట్ట అమర్ ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.వీరి వద్ద నుండి 554 గ్రాముల (55తులాలు) సుమారు 60 లక్షల విలువల గల బంగారు ఆభరణాలతో పాటు రూ.92,500/- నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తాము. కొత్తవారు వచ్చినప్పుడు ఇండ్లలో ఆశ్రమం ఇవ్వడం, ఇండ్లు కిరాయికి ఇవ్వడం చేయవద్దు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసుకోవాలని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు. జిల్లావ్యాప్తంగా ఫింగర్ ప్రింట్ స్కానర్లతో అనుమానితుల వేలు ముద్రలు తనిఖీ చేస్తున్నామని ఎవరైనా పాత నేరస్తులు ఉంటే వారి యొక్క పూర్తి వివరాలు స్కానర్ లో నమోదయి ఉంటుందని ఎస్పీ అన్నారు. ఈ కేసులో పర్యవేక్షణ చేసిన డీస్పీ ప్రసన్న కుమార్ ను, బాగా పని చేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ, పెనపహాడ్ ఎస్ ఐ గోపికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, కృష్ణ, శ్రీనివాస్,పాలకీడు సైదులు, ఆనంద్,మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్ లను రివార్డ్ తో అభినందించారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సూర్యాపేట జిల్లా నరసింహ, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐవెంకన్న,సిసిఎస్ సీఐ శివకుమార్,ఎస్సై లు హరికృష్ణ, శివతేజ లు ఉన్నారు.



# టీబి వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి


- వికారాబాద్ జిల్లాను రోల్ మాడల్‌గా తీర్చిదిద్దాలి
- సబ్ కా వికాస్ - సబ్ కా ప్రయాస్
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వికారాబాద్ జిల్లా అనంతగిరి రిసార్ట్ కు చేరుకోవడంతో రాష్ట్ర తెలంగాణా సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ట్యూబర్ క్యూలోసిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యంలో అనంతగిరి హిల్స్ హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్, చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ పాల్గొని మాట్లాడుతూ టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాద్యత తీసుకోవాలి, టిబి రాకుండా జాగ్రత్త పడాలని టి బి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. వికారాబాద్ కి హవా మరీ జోం కి దవా, రాజకీయ నాయకులు, కవులు, పద్మ శ్రీ అవార్డు పొందిన వారు, రచయిత లు అందరిని టి బి నిర్మూలనలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్రానికి, దేశానికి అన్ని జిల్లా ల కంటే వికారాబాద్ జిల్లా ను రోల్ మాడల్ గా తీర్చి దిద్దాలని, ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలంగాణా టి బి చెస్ట్ డిసీసేస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆదేశించారు. అందరికి టి బి లక్షణాల గురించి అవగాహనా కలిపించడం ద్వార త్వరగా టిబి ని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భరత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యత గా వ్యవహరించాలన్నారు. వికారాబాద్ జిల్లా కు స్పీకర్, ఏం పి ఉండటం జిల్లా అదృష్టమన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగానిలపాలని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టి బి జిల్లా అధికారులైన డాక్టర్ మల్లికార్జున ( మహబూబ్ నగర్) డాక్టర్ రాజు (జోగులాంబ గద్వాల్) , డాక్టర్ సుమలత (ఆదిలాబాద్) డాక్టర్ పుల్ల రెడ్డికు ప్రశంశా పత్రాలు, గోల్డ్ మెడల్ మేమెంటో లు అందజేశారు. మూడవ ట్యూబర్ క్యూలోసిస్, చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ఐ ఎ ఎస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, టి బి అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుదీర్ ప్రసాద్, దీన దయాళ్ బాగ్ ,డాక్టర్ నరేందర్, బాల చందర్ ,డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

- సరదాగా మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్
- సైనిక దర్పం ప్రదర్శించిన అమెరికా అధ్యక్షుడు




**వాషింగ్టన్, ఆగస్ట్ 16 :** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కలిగించింది. ఇద్దరు నేతల గత వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడివేడిగా సాగుతుందని భావించారు. అయితే, అందుకు విరుద్ధంగా ట్రంప్-పుతిన్ భేటీ చాలా ఆత్మీయంగా జరిగింది. ఈ సందర్భంగా ట్రంప్ ప్రదర్శించిన సైనిక శక్తి పుతిన్‌ను ఆశ్చర్యానికి గురి చేసింది. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కొంతసేపటి తర్వాత పుతిన్ అక్కడికి విచ్చేశారు. రష్యా అధ్యక్షుడిని ట్రంప్ ఆత్మీయంగా స్వాగతించి, షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఈ సమయంలో, ట్రంప్ అమెరికా సైనిక శక్తిని ప్రదర్శించడమేనన్న ఉద్దేశంతో, ఇద్దరూ పోడియం వద్దకు నడిచి వెళ్తుండగా వారిపై నుంచి బి-2 బాంబర్లులిలి, పలు రకాల ఫైటర్ జెట్లు దూసుకెళ్లాయి. వాటిని చూసి పుతిన్ కొంతకాలం ఆ ఆశ్చర్యంతో పైకి చూశారు. ఇద్దరు నేతలు ప్రయాణించిన కాన్వాయ్ మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా నిలిపి ఉంచారు. ఇటీవల ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో, అమెరికా టెహ్రాన్ అణు స్థావరాలపై దాడులకు బి-2 బాంబర్లను ఉపయోగించిన విషయం తెలిసిందే. ఈ సైనిక విన్యాసాల ద్వారా ట్రంప్ పుతిన్‌కు పరోక్షంగా సందేశం ఇవ్వాలని చూశారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా కూడా అణ్వాయుధ శక్తి కలిగిన దేశమే అయినా, ఈ తరహా ప్రదర్శన ఆశ్చర్యం కలిగించిందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ భేటీలో మరో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సాధారణంగా పుతిన్ విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో తన స్వంత వాహనాలను మాస్కో నుంచే తీసుకెళ్లుతారు. అలాస్కాలో కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి కనిపించింది. అయినప్పటికీ, పుతిన్ ట్రంప్ తో కలిసి అమెరికా అధ్యక్షుడి భద్రతా వాహనం “ద బీస్ట్” లో ప్రయాణించడం విశేషంగా నిలిచింది. ఇది ముందస్తు ప్రణాళికలో భాగమా లేదా అనేది స్పష్టంగా తెలియకపోయినా, ఇద్దరూ వాహనంలో వెనుక సీట్లలో కూర్చొని సమావేశ వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ సరదాగా మాట్లాడుతుం డగా, పుతిన్ నవ్వుతూ స్పందించడం ప్రత్యక్షంగా చూశారు.

# రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..?

## కేంద్రం ఎలా స్పందించిందంటే..



**న్యూఢిల్లీ :** శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై అభిప్రాయాలు తెలియజేయాలని ఇటీవల సుప్రీం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి పంపిన లిఖిత పూర్వక వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అందులో రాష్ట్రపతి, గవర్నర్‌ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బిల్లులపై గవర్నర్లు అంగీకారం తెలిపే విషయంలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ.. గడువు విధించడం వల్ల రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం తెలిపింది. ఆ రెండు స్థానాలు ప్రజాస్వామ్య పాలనకు సంబంధించిన ఉన్నత ఆదర్శాలను సూచిస్తాయని పేర్కొంది. వారి విధుల్లో ఏవైనా లోపాలు ఉంటే అనవసరమైన న్యాయ జోక్యాల ద్వారా కాకుండా రాజ్యాంగపరమైన యంత్రాంగాల ద్వారా సరిదిద్దాలని సూచించింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది. అయితే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ.. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయ స్థానం గడువు విధింపుపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

# జెలెన్‌స్కీతో ట్రంప్ ఫోన్ కాల్..

## సోమవారం మరో భేటీ



**యూఎస్ :** ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ అలాస్కాలో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యూరోపియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ క్రమంలోనే సోమవారం జెలెన్‌స్కీ, ట్రంప్ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ.. ట్రంప్ ఈ కాల్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ ఎక్స్ వేదికలో ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పునరుద్ఘాటించానని చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించుకున్న ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్లు వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించే అన్ని విషయాలపై అక్కడ చర్చిస్తానన్నారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్‌లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించారు. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అయితే, చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందన్నారు. డీల్ కుదుర్చుకోవాలని తాను సూచిస్తానన్నారు.

# 2 నిమిషాల్లో రూ.17 కోట్ల నగలు దోచేశారు..



**సియాటెల్:** అమెరికాలోని సియాటెల్ నగరంలో భారీ దోపిడీ జరిగింది. స్థానిక నగల దుకాణంలోకి చొరబడ్డ దుండగులు.. 2 నిమిషాల్లోపే 2 మిలియన్ డాలర్ల విలువైన (భారత కరెన్సీలో దాదాపు రూ.17.53కోట్లు) నగలను దోచుకెళ్లారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వెస్ట్ సియాటెల్ లోని మినాషే అండ్ సన్స్ నగల దుకాణంలో అందరూ చూస్తుండగానే ఈ దోపిడీ జరిగింది. మాస్కులు ధరించిన నలుగురు దుండగులు గ్లాస్ డోర్‌ను బద్దలుకొట్టి లోపలికి వచ్చారు. అక్కడున్న సిబ్బందిని బెదిరించి డిస్‌ప్లేలో ఉంచిన ఆభరణాలు, లగ్జరీ వాచ్‌లను ఎత్తుకెళ్లారు. మొత్తం ఆరు డిస్‌ప్లే కేస్‌లలోని వజ్రాభరణాలు, గడియారాలను దొంగలు దోచేశారు. కేవలం 90 సెకన్లలోనే వాటిని తీసుకుని పరారయ్యారు. ఈ దృశ్యాలు దుకాణంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ప్రస్తుతం ఇవి నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ప్రస్తుతానికి 2 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ మొత్తం మరింత ఎక్కువ ఉండొచ్చని దుకాణం యాజమాన్యం చెబుతోంది.



# సరిహద్దు సమస్యలపై చర్చలు

## భారత పర్యటనకు చైనా విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ :** తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్‌లో ఇరు దేశాల మధ్య ఘర్షణతో స్తంభించిన భారత్-చైనా దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు దౌత్య సంబంధాలపై ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఇందులో భాగంగా చైనా-భారత్ సరిహద్దు సమస్యలపై చర్చలు జరపడానికి చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యి వచ్చే వారం భారత్‌కు రానున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. మూడు రోజుల పర్యటనలో భాగంగా వాంగ్ యి ఆగస్టు 18 నుంచి 20 వరకు భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్, విదేశాంగ మంత్రి జైశంకర్ సహా పలువురు మంత్రులతో సమావేశమవ్వనున్నట్లు సమాచారం. కొవిడ్ 19, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో భారత్-చైనాల మధ్య పలు విభేదాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల లద్దాఖ్ సరిహద్దులో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం, నేరుగా విమాన సర్వీసుల పునరుద్దరణ, కైలాస మానససరోవర్ యాత్ర పునఃప్రారంభం వంటి విషయాల్లో ఇరుదేశాలు పలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాంగ్ యి పర్యటన కీలకంగా మారనున్నట్లు చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ భేటీలో ఇరుదేశాల మధ్య దౌత్య, వాణిజ్య సహకార సంబంధాలను పునరుద్ధరణకు కృషి చేస్తామని పేర్కొంది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ సైతం చైనాలో పర్యటించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ సైతం త్వరలో చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.




# ‘ఓట్ల చోరీ’ ఆరోపణలు..

## చెక్ పెట్టేందుకు సిద్ధమైన ఈసీ?

**న్యూఢిల్లీ :** కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఈ నెల 17న మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ ‘ఓటు అధికార యాత్ర’ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న ప్రెస్ కాన్ఫరెన్స్ వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు ‘ఓటు చోరీ’ అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# దేశ విభజనపై ఎన్‌సీఈఆర్‌టీ పాఠం

## విమర్శించిన కాంగ్రెస్




**న్యూఢిల్లీ :** దేశ విభజన సమయంలోని భయానక పరిస్థితులను వివరిస్తూ.. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ విద్యార్థుల కోసం ఓ ప్రత్యేక మాడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో 1947లో జరిగిన దేశ విభజనకు ఒక వ్యక్తి మాత్రమే కారణం కాదని.. ఇందులో ముగ్గురి పాత్ర ఉందని పేర్కొంది. విభజనకు పట్టుబట్టిన ముస్లిం లీగ్ అగ్రనేత మహమ్మద్ అలీజిన్నా, దానికి అంగీకరించిన కాంగ్రెస్, అమలు చేసిన లార్డ్ లూయిస్ మౌంట్ బాటన్ అని తెలిపింది. ఈ విభజన వల్లే భారత్‌కు కశ్మీర్ సమస్యగా మారిందని..నాటి నుంచి కశ్మీర్‌ను పాక్ మార్గంగా చేసుకొని దేశంపై పలు ఒత్తిడులను తీసుకురావడానికి ఉపయోగించుకుంటోందని ఆరోపించింది. 1947లో జరిగిన భారత్ పాకిస్థాన్ విభజన సమయంలో ప్రజల బాధ, బాధితుల వేదనలను గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 14న కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ‘విభజన గాయాల స్మారక దినం’ గురించి ప్రస్తావించారు. అయితే చరిత్రలో జరిగిన అసలు విషయాలు తెలియజేయకుండా వక్రీకరించారని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. దేశంలోని లౌకికవాదాన్ని నిర్మూలించాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. కాగా గతేడాది తొమ్మిది నుంచి 12వ తరగతులకు సంబంధించిన సిలబస్‌లో అనేక అంశాలను ఎన్‌సీఈఆర్‌టీ తొలగించిన విషయం తెలిసిందే. ఈ చర్యలను అప్పట్లో కాంగ్రెస్ వ్యతిరేకించింది. విద్యార్థులకు అసలైన చరిత్ర గురించి చెప్పకుండా..సిలబస్‌ను కాషాయీకరణ చేస్తున్నారంటూ ఆరోపించింది.

# కృత్రిమ మేధ మానవాళిని తుడిచిపెట్టేస్తుంది: గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ



సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ఓపెన్‌ఏఐ సంస్థ రూపొందించిన 'చాట్‌జీపీటీ' సైతం దీనిపైనే ఆధారపడి పనిచేస్తోంది. అయితే, అత్యాధునిక ఏఐ వ్యవస్థలను సరిగ్గా వినియోగించుకోకపోతే ప్రమాదాలు పొంచి ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. 'గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ'గా గుర్తింపు పొందిన జాఫ్రీ హింటన్ సైతం తాజాగా ఇదే విషయాన్ని వెల్లడించారు. లాస్ వెగాస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏఐ మానవాళిని తుడిచిపెట్టే అవకాశం ఉందని అన్నారు. దీనిని నివారించడానికి భావోద్వేగ స్పందనలు కలిగి ఉండేలా ఏఐ వ్యవస్థను తీసుకురావాలని చెప్పారు. మానవుల సంరక్షణ పట్ల వాటికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఏఐ వ్యవస్థలు మానవుల నియంత్రణలోనే ఉన్నాయని.. ఎప్పటికీ ఇలాగే కొనసాగుతాయని మాత్రం చెప్పలేమని జాఫ్రీ హింటన్ అన్నారు. భవిష్యత్తులో ఏఐ మానవమేధస్సును అధిగమించిన తర్వాత మనం పెట్టిన పరిమితులను దాటగలిగే మార్గాలను అది అన్వేషిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఓ ఏఐ వ్యక్తిగత రహస్యాలు బయటకు చెప్పేస్తానంటూ ఇంజినీర్‌ను బెదిరించడాన్ని ఆయన ఉదహరించారు. భవిష్యత్తులో మానవులు ఇటువంటి అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే తల్లీబిడ్డల రీతిలో భావోద్వేగ స్పందనలు కలిగి ఉండేలా ప్రత్యేక ఏఐ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. తద్వారా మానవాళికి ముప్పు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఏఐతో ప్రమాదాలు ఉన్నప్పటికీ ఆరోగ్య రంగంలో దాని వినియోగంతో ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చని గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ తెలిపారు. ఔషధ అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సలో పురోగతి, ముందస్తు రోగ నిర్ధరణ, చికిత్స ప్రణాళికకు ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. ఏఐని మించిన సాంకేతికతతో మరో ఐదు నుంచి ఇరవై ఏళ్లలో కృత్రిమ సాధారణ మేధస్సు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.







## 'ఆ విషయంపై క్రెడిట్ పొందడమా'..

### కాంగ్రెస్‌పై కేంద్రం విమర్శలు

జీఎస్టీ విధానంలో సంస్కరణలు తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబ్‌ల స్థానంలో రెండు శ్లాబ్‌ల జీఎస్టీ విధానాన్ని ప్రతిపాదించింది. అయితే, ఈ సవరణల ప్రతిపాదనకు ప్రతిపక్ష కాంగ్రెస్ క్రెడిట్ తీసుకునేందుకు యత్నించడంపై కేంద్రం మండిపడింది. జీఎస్టీని ఆమోదించిన సమయంలో ఆ పార్టీ అసలు పార్లమెంటులోనే లేదని విమర్శించింది. ఇప్పుడు చేస్తున్న ప్రకటనలు ఆ పార్టీ కపటత్వాన్ని చాటుతున్నాయని పేర్కొంది.

**జీఎస్టీలో మార్పులు.. ఈ వస్తువుల ధరలు తగ్గుతాయ్..!**

"2004లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన సమయంలో.. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉంది. అయినప్పటికీ.. హస్తం పార్టీ నేతలకు రాజనీతిజ్ఞత కొరవడటంతో జీఎస్టీ కోసం ఏకతాటిపైకి వచ్చేలా రాష్ట్రాలను ఒప్పించలేకపోయింది. కానీ.. ఇప్పుడు పన్ను రేట్లు, శ్లాబ్‌లను తగ్గించే మా ప్రణాళికకు క్రెడిట్ తీసుకోవాలని యత్నిస్తోంది. ఏవైనా సంస్కరణలు తీసుకొచ్చినప్పుడు అడ్డంకులు సృష్టించడం, సామాన్య పౌరులకు వ్యతిరేకంగా వ్యవహారించడం కాంగ్రెస్‌కు అలవాటే' అని ప్రభుత్వ వర్గాలు విమర్శించాయి.

**కాంగ్రెస్ ఏమన్నదంటే..**

"జీఎస్టీలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావాలని ఏడాదిన్నరగా డిమాండ్ చేస్తున్నాం. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'జీఎస్టీ 2.0'ను మా మేనిఫెస్టోలోనూ పొందుపర్చాం. సంస్కరణలు చేపట్టేవరకు ఆర్థిక వృద్ధి వేగవంతం కాదనే వాస్తవాన్ని గుర్తించిన ప్రధాని మోదీ ఎట్టకేలకు మేల్కొన్నట్లు కనిపిస్తోంది" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. జీఎస్టీ 2.0పై విస్తృత చర్చ కోసం సంస్కరణలకు సంబంధించిన అధికారిక పత్రాలను త్వరలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**భవిష్యత్తులో ఒకే శ్లాబు..!**

ప్రతిపాదిత జీఎస్టీ పన్ను సంస్కరణలను 'తదుపరి తరం జీఎస్టీ'గా, 'గేమ్ ఛేంజర్'గా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రెండు శ్లాబ్‌ల పన్ను విధానమనేది.. 2047 నాటికి ఒకే శ్లాబ్ పన్ను రేటుకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాయి. జీఎస్టీలో సంస్కరణలు ఆర్థిక వ్యవస్థకు ఊతం అందిస్తాయని, సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయని చెప్పాయి.



## ఆసియాకప్.. శ్రేయస్ అయ్యర్‌కు మొండి చేయి తప్పదా?

తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారతజట్టుకు మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరిగింది. దీన్ని టీమ్‌ఇండియా 2-2తో సమం చేసుకుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత.. భారత జట్టు చూపంతా.. ఆసియా కప్ మీదే ఉంది. ఈ మెగా టోర్నీ టీ20 ఫార్మాట్లో.. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. ఈ సారి ఎలాగైనా ఆసియా కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసి, రికార్డు స్థాయిలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలని టీమ్‌ఇండియా చూస్తోంది. భారత జట్టు చివరిగా 2023లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. అప్పటి ఫైనల్‌లో శ్రీలంకను 10 వికెట్ల తేడాతో ఓడించి భారత్ విజేతగా నిలిచింది. ప్రస్తుత ఆసియా కప్‌నకు సంబంధించి భారతజట్టును ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే శ్రేయస్ అయ్యర్‌కు స్క్వాడ్‌లో చోటు దక్కుతుందో.. లేదో తెలియని పరిస్థితి. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా డిసెంబర్ 2023లో టీ20ల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ ఫార్మాట్‌లోనూ అతడికి యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. దీంతో ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్.. కేవలం వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడగలుగు తున్నాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీ20 టీమ్ అద్భుతంగా రాణిస్తోంది. దీంతో జట్టు కూర్పులో పెద్దగా మార్పులు, చేర్పులు చేసే సాహసం సెలెక్టర్లు చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో.. ఈ సారి కూడా శ్రేయస్ అయ్యర్‌కు మొండి చేయి తప్పకపోవచ్చు. వాస్తవానికి పొట్టిఫార్మాట్లో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ స్థానాల గురించే అనిశ్చితి నెలకొంది. జట్టులో ఎవరుంటారు.. ఎవరు ఉండరో.. స్పష్టంగా తెలియా లంటే.. మరి కొన్ని రోజులు నిరీక్షించాల్సిందే. శ్రేయస్ అయ్యర్ ఇప్పటి వరకు టీమ్‌ఇండియా తరఫున 51 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 1104 పరుగులు చేశాడు. ఇందులో 8 అర్ధ సెంచరీలున్నాయి. 74లి వ్యక్తిగత అత్యధిక పరుగు లు. ఐపీఎల్‌లో 133 మ్యాచుల్లో 2798 రన్స్ చేశాడు. ఇందులో 27 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధికంగా 97లి పరుగులు చేశాడు. అలాగే 70 వన్డే మ్యాచుల్లో 2845 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి. 128లి వ్యక్తిగత అత్యధిక స్కోర్. సుదీర్ఘ ఫార్మాట్లో 14 మ్యాచుల్లో 1287 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి.

## బుమ్రా తన ఫిట్‌నెస్ కోసం మరింత శ్రమించాలి

### సంజయ్ మంజ్రేకర్




భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తన ఫిట్‌నెస్ కోసం మరింత శ్రమించాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ సూచిస్తున్నాడు. తాజాగా అతడు ఇంగ్లాండ్ టూర్‌లో అయిదు టెస్టులకు గాను, కేవలం మూడింట్లోనే ఆడిన విషయాన్ని మంజ్రేకర్ ప్రస్తావించాడు. ప్రస్తుతం బుమ్రా.. వరుసగా రెండు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడలేని నేపథ్యంలో, సెలెక్టర్లు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని అతడు విశ్లేషించాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఆడని మ్యాచుల్లోనే టీమ్‌ఇండియా విజయం సాధించిన విషయాన్నీ అతడు గుర్తుచేశాడు. 'మనం కొన్ని విషయాలను ఎంత దాచాలని ప్రయత్నించినా.. దాగవు. వాస్తవాలు వేరుగా ఉంటాయి. నిజానికి ఇంగ్లాండ్ టూర్‌లో బుమ్రా ఆడని రెండు మ్యాచుల్లోనే టీమ్‌ఇండియా విజయం సాధించింది. సెలెక్టర్లు ఇకనైనా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ సిరీస్ వారికి గొప్ప పాఠంలాంటింది. టీమ్‌ఇండియా గెలిచిన రెండు టెస్ట్ మ్యాచుల్లో విరాట్ కోహ్లి, ఛెతేశ్వర్ పుజారా, రోహిత్ శర్మ, మహమ్మద్ షమీ, బుమ్రా కూడా లేరు' అని సంజయ్ మంజ్రేకర్.. కుండబద్దలు కొట్టాడు. అలాగే అతడు సెలెక్టర్లకు పలు సూచనలూ చేశాడు. 'బుమ్రా వరుసగా రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేనప్పుడు, అతణ్ని సెలెక్టర్లు ఎంపిక చేయకూడదు. కులదీప్ యాదవ్ విషయంలో వారు కఠినంగా ఉన్నట్లే ఇతర పెద్ద ఆటగాళ్ల ఎంపికపైనా అలాగే వ్యవహరించాలి' అని మంజ్రేకర్ సూచించాడు. బుమ్రాకు కూడా అతడు ఓ సలహా ఇచ్చాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాను నేను అభిమానిస్తా. అయితే పూర్తి ఫిట్‌గా లేనప్పుడు ఆడటం సవాళ్లతో కూడుకున్నదే. అందుకే, బుమ్రా తన ఫిట్‌నెస్ మీద మరింత దృష్టి పెట్టాలి' అని సంజయ్ మంజ్రేకర్ వివరించాడు. తెందుల్కర్- అండర్సన్ ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడిన జస్‌ప్రీత్ బుమ్రా 26.00 యావరేజ్‌తో 14 వికెట్లు తీసుకున్నాడు. రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. మొత్తంగా 119.4 ఓవర్లపాటు బౌలింగ్ వేశాడు.

## వేగంగా హాఫ్ సెంచరీ..

### మరో టీ20 రికార్డ్ బ్రేక్ చేసిన డెవాల్డ్ బ్రెవిస్



దక్షిణాఫ్రికా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా మూడు టీ20ల సిరీస్ నిర్వహించారు. ఇటీవల జరిగిన రెండో మ్యాచ్‌లో అజేయ శతకంతో సత్తా చాటిన సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్, ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడిన డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి విజృంభించాడు. శనివారం జరిగిన ఆఖరి, మూడో టీ20లో కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఫార్మాట్లో సౌతాఫ్రికా తరఫున ఇదే వేగవంతమైన అర్ధ శతకం. ఇంతకు ముందు ఈ రికార్డు జేపీ డుమిని పేరిట ఉండేది. అతడు 2009లో 31 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. అలాగే ఆస్ట్రేలియాపై కూడా ఇదే వేగవంతమైన హాఫ్‌సెంచరీ. ఇంతకు ముందు ఈ రికార్డు రవి బొపారా పేరిట ఉండేది. అతడు 2014లో 23 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 172 రన్స్ చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్ (26 బంతుల్లో 53), రాసీ వాన్ డెర్ డస్సెల్ (26 బంతుల్లో 38 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు, జోష్ హేజిల్ వుడ్, ఆడమ్ జంపా రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు 19.5 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (54), గ్లెన్ మాక్స్‌వెల్ (62) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కోర్బిన్ బాష్ 3, కగిసో రబాడా, క్వేనా మఫాకా తలో 2, ఐడెన్ మార్‌క్రమ్ 1 వికెట్ తీసుకున్నారు. ఆస్ట్రేలియా జట్టు ఈ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## రూ.14వేల కోట్లకు కంపెనీ అమ్మేసి..

### రూ.13వేల కోట్లు విరాళమిచ్చేసిన సీఈఓ



సాధారణంగా బిలియనీర్లు తమకున్న సంపదలో కొంతమొత్తాన్ని దాతృత్వ కార్యక్రమాలకు కేటాయించడం చూస్తూనే ఉంటాం. ఈ సీఈఓ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నారు. అందులో వింతేముంది అంటారా..? ఆయన తన సంపదలో చాలా తక్కువ మొత్తాన్ని ఉంచుకుని సింహభాగాన్ని విరాళంగా ఇచ్చేశారు. ఏకంగా రూ.13వేల కోట్లను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఆయనే యాడ్ టెక్ కంపెనీ యాప్‌నెక్సస్ మాజీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు బ్రియాన్ ఓ కెల్లీ. ఫార్చ్యూన్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. యాప్‌నెక్సస్ కంపెనీలో బ్రియాన్‌కు 10శాతం వాటాలున్నాయి. ఈ కంపెనీని 2018లో ఏటీఅండ్‌టీ సంస్థకు విక్రయించారు. ఈ అమ్మకంతో బ్రియాన్‌కు 1.6 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.14వేల కోట్లు) ఆదాయం దక్కింది. దీంతో ఆయన రాత్రికి రాత్రే బిలియనీర్ అయిపోయారు. కానీ, ఆ సంపదను ఆయన అట్టిపెట్టుకోలేదు. తన కుటుంబం భవిష్యత్తు అవసరాల కోసం కేవలం 100 మిలియన్ డాలర్లు మాత్రమే ఉంచుకుని.. మిగతా 1.5 బిలియన్ డాలర్లను (దాదాపు రూ.13.14వేల కోట్లు) కొన్ని ఛారిటీ సంస్థలకు విరాళంగా ఇచ్చేశారు. వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా నిరాడంబర జీవనశైలిని కొనసాగించేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రియాన్ వెల్లడించారు. "బిలియనీర్‌గా ఉండటంపై నాకు ఆసక్తి లేదు. అదంతా హాస్యాస్పదంగా అనిపిస్తుంది. అందుకే నాకు, నా కుటుంబానికి ఎంత డబ్బు అవసరమో అంతే ఉంచుకోవాలని అనుకున్నా. దీని గురించి నా భార్యతో చర్చించా. మేం లెక్కలేసుకుని, భవిష్యత్తు అవసరాల కోసం 100 మిలియన్ డాలర్లు ఉంచుకోవాలని అనుకున్నాం. బిలియనీర్ లైఫ్‌స్టైల్ అంటే నాకు పెద్దగా నచ్చదు. లగ్జరీగా పిల్లలను పెంచడం కంటే.. జీవితం విలువను వారికి నేర్పించాలి" అని బ్రియాన్ అభిప్రాయపడ్డారు. ఈ కంపెనీని విక్రయించిన తర్వాత.. ఆయన స్కోప్3 అనే స్టార్టప్ సంస్థను ప్రారంభించారు.

# జీఎస్టీలో ఈ వస్తువుల ధరలు తగ్గుతాయ్




వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కీలక సవరణలకు కేంద్రం సిద్ధమైంది. సామాన్యులు, చిరువ్యాపారులపై భారం తగ్గించేలా.. ఇకపై జీఎస్టీలో రెండు శ్లాబ్‌ల (5, 18 శాతం) విధానాన్ని ప్రతిపాదించింది. 12, 28 శాతం శ్లాబ్‌లకు స్వస్తి పలకనుంది. దీపావళి కానుకగా ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో అనేక వస్తువుల ధరలు దిగి వచ్చే అవకాశం ఉంది. మరి అవేంటో ఓసారి చూద్దాం..! సవరించిన విధానాన్ని జీఎస్టీ మండలి ఆమోదిస్తే, ప్రస్తుతం 12% శ్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు.. 5% పన్ను శ్రేణిలోకి వెళ్లనున్నాయి. అదే విధంగా ప్రస్తుతం 28% పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90%.. 18% పన్ను రేటుకు మారనున్నాయి. ఈ కొత్త విధానంతో జౌళి, ఎరువులు, పునరుత్పాదక విద్యుత్తు, ఆటోమోటివ్, హస్తకళలు, వ్యవసాయం, వైద్యం, బీమా రంగాలకు లాభం చేకూరనుంది.

**ధరలు తగ్గే అవకాశం ఉన్న వస్తువులు ఇవే..**


- టూత్ పేస్ట్, టూత్ పౌడర్, హెయిర్ ఆయిల్, సబ్బులు
- గొడుగులు, కుట్టు మెషీన్లు
- ప్రాసెస్డ్ ఫుడ్, కండెన్స్‌డ్ మిల్క్, శీతలీకరించిన కూరగాయల వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్
- ప్రెజర్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, ప్యూరిఫయర్లు (నాన్ ఎలక్ట్రానిక్)
- ఎలక్ట్రానిక్ ఐరన్స్, కంప్యూటర్లు, గీజర్లు, వాక్యూమ్ క్లీనర్లు (నాన్ కమర్షియల్)
- రెడిమేడ్ దుస్తులు, రూ.500-1000లోపు ఉన్న పాదరక్షలు
- చాలా రకాల వ్యాక్సిన్లు, హెచ్‌ఐవీ, హెపటైటిస్, టీబీ డయాగ్నోస్టిక్ కిట్లు
- కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు
- జామెట్రీ బాక్సులు, మ్యాప్‌లు, గ్లోబ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు
- అల్యూమినియం, స్టీల్‌తో తయారుచేసిన వంటపాత్రలు, ఇతర సామగ్రి, నాన్ కిరోసిన్ స్టవ్‌లు
- సైకిళ్లు, ప్రజా రవాణా వాహనాలు, వ్యవసాయ పరికరాలు, వెండింగ్ మెషీన్లు
- గ్లేజ్డ్ టైల్స్ (లగ్జరీ కానీ వేరియంట్లు), లిక్విడ్ సోప్స్
- సిమెంట్, రెడీ మిక్స్ కాంక్రీట్
- ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్‌వాషర్లు
- కార్లు, మోటార్‌సైకిల్ సీట్లు, సైకిళ్లు, వ్యవసాయ వాహనాలకు వాడే రబ్బర్ టైర్లు, ప్లాస్టర్
- ప్రొటీన్ సప్లిమెంట్లు, షుగర్ సిరప్‌లు, అరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు
- టాంపర్డ్ గ్లాస్, అల్యూమినియం ఫాయిల్, రేజర్లు, ప్రింటర్లు, మ్యానిక్యూర్/పెడిక్యూర్ కిట్లు
- ప్రస్తుతం బీమాపై 18 శాతం జీఎస్టీ ఉండగా.. దాన్ని 5 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. అవసరమైతే సున్నాకు కూడా తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇక, సేవల రంగంపై 18 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది. మరోవైపు, హానికారక వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధించే అవకాశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది.




## రుణగ్రహీతలకు ఎస్‌బీఐ షాక్..

### హెూమ్ లోన్‌పై వడ్డీరేట్ల పెంపు

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కస్టమర్లకు షాకిచ్చింది. గృహ రుణాలపై వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త రుణ గ్రహీతలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. కాల వ్యవధిని బట్టి ఈ గృహ రుణాల వడ్డీరేట్లలో వ్యత్యాసం ఉంటుంది. అయితే, ఈ రేట్ల గరిష్ఠ పరిమితిని ఇప్పుడు ఎస్‌బీఐ పెంచేసింది. ఇప్పటివరకు ఈ బ్యాంకులో గృహ రుణ రేట్లు 7.50శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా నిర్ణయంతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. అంటే తక్కువ సిబిల్ స్కోరు ఉండేవారికి ఇకపై అధిక వడ్డీరేట్లకు గృహ రుణాలు అందించనుంది. "సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో ఎస్‌బీఐ మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. అయితే, ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు" అని బ్యాంకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కాగా.. దీనిపై ఎస్‌బీఐ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. మరో ప్రభుత్వ రంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమ గృహరుణాలపై వడ్డీరేట్లను సవరించింది. గతంలో 7.35శాతం ఉండగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45శాతానికి తీసుకొచ్చింది. ఎస్‌బీఐ నిర్ణయంతో మిగతా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా హెూమ్ లోన్‌పై వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉంది.



# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్?

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట. వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లు గా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంట యాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇంటెన్స్‌ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. ఇప్పుడు అక్టోబర్‌కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.



# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరణ

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు– పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు– ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# ఓజీ నుంచి ప్రియాంక మోహన్ లుక్..

హైదరాబాద్: పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగస్టర్ డ్రామా 'ఓజీ'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ప్రియాంక మోహన్ పాత్రను పరిచయం చేసింది. ఇందులో కణ్మని పాత్రలో ప్రియాంక అలరించనుంది. ఓజెస్ గంభీరగా పవన్‌కల్యాణ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం విడుదల చేసిన ప్రియాంక లుక్ చూస్తుంటే, ఓజీ ఫ్లాష్‌బ్యాక్ సంబంధించిన సన్నివేశాల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రియాంక చీరకట్టులో విడుదల చేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. అంతేకాదు, చిత్ర బృందం మరో సర్‌ప్రైజ్ కూడా ఇచ్చింది. సెకండ్ సింగిల్ ప్రోమోను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపింది. డీడీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీడీవీ దానయ్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.



# రామయాణంలో నాది హనుమత్ పాత్ర

## అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్




బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు– ఉత్సహాంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొంది స్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామా యణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.





# త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ–వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ– రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు–గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ –టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు– తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు–న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల

ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు–లు కీలక పాత్రల్లో నటించారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com